# కన్నయ్య కుటుంబానికి న్యాయం చేయాలి




**కలెక్టరేట్ ఎదుట ఆదివాసీ గిరిజన సంఘం ధర్నా..**

**శెనార్తి మీడియా, మంచిర్యాల:**

వేమనపల్లి మండలం మంగనపల్లి గ్రామానికి చెందిన ఆదివాసి నాయిని కన్నయ్య పెత్తందారుల వేధింపులు తాళలేక 25 రోజుల క్రితం మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ ప్రతినిధులు, అధికారులు ఇప్పటికీ పరామర్శించకపోవడంతో మంచిర్యాల కలెక్టరేట్ ఎదుట తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆందోళనకు దిగింది. ధర్నా అనంతరం కలెక్టర్ కుమార్ దీపక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పైళ్ళ ఆశయ్య మాట్లాడారు. పెత్తందారుల వేధింపులతో కన్నయ్య ప్రాణాలు కోల్పోయాడని, ఇప్పటి వరకు బాధిత కుటుంబానికి న్యాయం జరగకపోవడం దారుణమని మండిపడ్డారు. ఆదివాసీలను ప్రభుత్వం చిన్నచూపు చూస్తున్నదని ధ్వజమెత్తారు. ఎనగంటి చిన్నన్న, అతని భార్య లక్ష్మి, అక్రమంగా భూమి కబ్జా చేసిన ఎనగంటి హరీష్‌లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎస్సీ ఎస్టీ కమిషన్ ఆదేశించినా జిల్లా యంత్రాంగం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. అధికారుల నిర్లక్ష్యంతోనే పెత్తందారుల అరాచకాలు మితిమీరాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ప్రభుత్వ మౌనం సిగ్గు చేటు...**

టాగ్స్ రాష్ట్ర కార్యదర్శి పూసం సచిన్ మాట్లాడుతూ, కన్నయ్య మృతి చెందిన 25 రోజుల తర్వాత కూడా ట్రైబల్ శాఖ అధికారులు పరామర్శించకపోవడం పెత్తందారుల దౌర్జన్య స్వరూపం బయటపడిందన్నారు. అధికారుల వ్యవహార శైలిని చూస్తే ఆదివాసీ ప్రాణాలకు విలువ ఇవ్వడం లేదని అర్థమవుతోందని ధ్వజమెత్తారు.

**తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్**

కన్నయ్య కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా, భార్యకు ప్రభుత్వ ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, అక్రమంగా దక్కించుకున్న భూమిని తిరిగి ఆ కుటుంబానికి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఎనగంటి చిన్నన్న, లక్ష్మి, హరీష్‌తో పాటు అప్పటి తహసీల్దార్, గిర్దావర్‌లపై కూడా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఆందోళనకారులు ధర్నా విరమించకపోడంతో పోలీసులు అక్కడి నుంచి వారిని బలవంతంగా లాక్కెళ్లారు. ఈ ధర్నాలో బాగాల రాజన్న, ఎర్మ పున్నం, నాయిని స్వరూప, మర్మల మల్లీశ్వరి, శంకర్, సంకే రవి, బోదంకి చందు, గోమాస రాజబాబు, దుంపల రంజిత్, అరిగెల మహేష్, ప్రేమ్ కుమార్, దాసరి రాజేశ్వరి, సామల ఉమారాణి, గోమాస ప్రకాష్, సిడం సమ్మక్క, నాగ జ్యోతి, రమాదేవి, అబ్దుల్లా, దేవదాసు, పాయిరాల రాములు, రాంచం దర్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి సింగరేణి ఆసుపత్రిని సందర్శించిన సీఎంవో



**శెనార్తి మీడియా, మంచిర్యాల:**

బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రిని సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ (సీఎంవో) డాక్టర్ కిరణ్ రాజ్ సందర్శించారు. అక్కడి పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఆయన, తొలిసారి బెల్లంపల్లి ఆసుపత్రికి రాగా, హాస్పిటల్ డీవైసీఎం మధుకర్, వైద్య సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు, సిబ్బంది కొరత గురించి సీఎంవో దృష్టికి తీసుకువచ్చారు. ఆసుపత్రి సేవలను మెరుగుపర్చేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ సందర్భంగా సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం (ఏఐటీయూసీ) నాయకులు డాక్టర్ కిరణ్ రాజ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఆసుపత్రికి పూర్వ వైభవం తీసుకురావాలని, కార్మికులకు ఉత్తమ వైద్య సేవలు అందించాలని వారు కోరారు. వారానికోసారి వైద్య నిపుణులతో ప్రత్యేక మెడికల్ క్యాంపులు నిర్వహించాలని విన్నవించారు. కార్మిక సంఘం నాయకులు విన్నపాలకు సీఎంవో సానుకూలంగా స్పందించారు. అన్ని సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని చెప్పారు. రెండు నెలల్లోగా వైద్య సిబ్బంది భర్తీ, మెడికల్ పరికరాలు సమకూర్చుతామని వివరించారు. ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రటరీ మిట్టపల్లి వెంకటస్వామి, బ్రాంచ్ ఇన్చార్జి చెప్ప నరసయ్య, బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, ఆసుపత్రి ఫిట్ కార్యదర్శి డీఆర్ శ్రీధర్, బ్రాంచ్ సహాయ కార్యదర్శి దాసరి తిరుపతి పాల్గొన్నారు.

**ఆర్కేపీ ఏరియా ఆసుపత్రి సందర్శన**

సింగరేణి కార్మికుల ఆరోగ్యంపై యాజమాన్యం ఎప్పటికపుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని సీఎంవో కిరణ్ రాజ్ అన్నారు. రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిని సోమవారం ఆయన సందర్శించారు. డీవైసీఎంఓ డాక్టర్ ప్రసన్న కుమార్‌తో కలిసి ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం వైద్యులు,సిబ్బంది,యూనియన్ నాయకులు ఆయన ను సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఎమ్ఓ కిరణ్ రాజ్ మాట్లాడారు.కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా సింగరేణి ఆసుపత్రుల్లో వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. పలు ఏరియాలోని ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు, ఆధునిక వైద్య పరికరాల కోసం ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఆసుపత్రిలో ఉద్యోగులు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలని, రోగులతో ఫ్రెండ్లీ గా నడుచుకోవాలని సూచించారు.

**సమస్యల పరిష్కారానికి హామీ**

**మెడికల్ బోర్డు అవినీతిపై ఉక్కుపాదం**

మెడికల్ బోర్డు అవినీతితో వైద్యులు, ఉద్యోగులకు ఏమైనా సంబంధం ఉన్నట్లు దృష్టికి వస్తే ఉపేక్షించేది లేదని,వారిపై కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై సింగరేణి విజిలెన్స్, సెక్యూరిటీ విభాగాలు,రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిఘా ఉందని అన్నారు.



# వక్ఫ్ చట్ట సవరణతో పేద ముస్లింలకు న్యాయం

**శెనార్తి మీడియా, గన్నేరువరం:**



వక్ఫ్ చట్ట సవరణ 2025కు మద్దతుగా గన్నేరువరం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో జనజాగరణ అభియాన్ మండల కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి సీనియర్ నాయకుడు ఏలేటి చంద్రారెడ్డి మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోడీ ముస్లిం పేదలకు లబ్ధి చేకూరేలా వక్ఫ్ చట్టాన్ని సవరిస్తున్నారని తెలిపారు. వక్ఫ్ బోర్డు ఆధిపత్యం కొంతమంది చేతిలో మాత్రమే ఉండడంతో, మిగిలిన ముస్లిం పేదలకు న్యాయం జరగలేదన్నారు. ఇకపై భయపడే అవసరం లేకుండా, వక్ఫ్ బోర్డు అక్రమాలకు కోర్టులో పోరాటం చేసే అవకాశాన్ని ఈ సవరణ కల్పించిందని చెప్పారు. వక్ఫ్ బోర్డులో ముస్లిం ఇతర వర్గాల నుండి ఇద్దరు సభ్యులను చేర్చడాన్ని శుభ పరిణామంగా పేర్కొన్నారు. కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ముస్లిం ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ స్టేట్ కౌన్సిల్ నెంబర్ విలాసాగరం రామచంద్రం, గాదే వెంకన్న, బండి తిరుపతి, అట్టికం రామచంద్రం, మచ్చ బాలరాజు, అట్టికం రమేష్, వీరవేణి రమణ, బుర్ర చంద్రశేఖర్, బుర్ర ప్రశాంత్, బుర్ర నరేష్, కోతి వెంకటేశం, చుక్కల రాజకుమార్, రాజిరెడ్డి, జాడిగాపు వినయ్, దానవేణి ప్రశాంత్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## పహల్‌గాం మృతులకు నివాళి

పహల్ గాంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని కరీనంగర్ డ్రైవింగ్ స్కూల్ అసోసియేషన్ నాయకులు ఖండించారు. ఉగ్రదాడి మృతులకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నివాళులర్పిం చారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు లక్ష్మణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**శెనార్తి మీడియా, కరీంనగర్**

# వేతనాలు చెల్లించని 'అనంత ఈ సొల్యూషన్'

**వేతనాలు చెల్లించాలని డిమాండ్**

**శెనార్తి మీడియా, మంచిర్యాల**



మంచిర్యాల జిల్లా ప్రభుత్వ పాఠశాలలు, గిరిజన పాఠశాలలు, సంక్షేమ హాస్టల్లో విధులు నిర్వహించిన వర్కర్లు తీవ్ర అవమానాన్ని ఎదుర్కొంటున్నారు. విద్యాంజలి 2.0 ద్వారా నియమించిన అనంత ఈ సొల్యూషన్ సంస్థ వారి వేతనాలు చెల్లించకుండా తొమ్మిది నెలలుగా మోసం చేస్తోంది. ఈ దారుణంపై సిఐటియు నాయకులు ప్రజావాణి వేదికగా గళమెత్తారు. సోమవారం జిల్లా కలెక్టర్, గిరిజన డిటిడిఓ, విద్యాశాఖ అధికారులకు వేర్వేరు వినతిపత్రాలు అందజేసిన సిఐటియు నేతలు, ప్రతి నెలా 10వేల నుంచి 18వేల జీతం ఇస్తామని చెప్పి, నిరుద్యోగ యువతను మోసం చేశారు. ఆర్డర్ కాపీలు ఇచ్చి విధుల్లో పెట్టి, ఇప్పుడు వేతనాలు చెల్లించకుండా కాలం వెళ్లదీశారు అని మండిపడ్డారు. సంస్థ జిల్లా కోఆర్డినేటర్లు టెంపర్ వేసి జీతాల్ని వాయిదా వేస్తున్నారని, ఫోన్లకు సమాధానాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల్లో, హాస్టళ్లలో పనిచేసిన వర్కర్లకు వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని, మోసపూరిత సంస్థపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను డిమాండ్ చేశారు. ఇంత కాలం మా కష్టం లెక్కచేయకుండా, మమ్మల్ని దగా చేయడాన్ని మేం సహించం. సంస్థ అధికారులను బుక్కు చేసి మా జీతాలు ఇప్పించాలి అంటూ సిఐటియు నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గంట నరేష్, స్వరూప, శ్యామల, కమల, రాజేశ్వరి, వెంకటమ్మ, ప్రశాంతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# జీకేపీ-4 విజేతలకు బహుమతులు అందజేత

**శెనార్తి మీడియా, గునుకుల కొండాపూర్ :**

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర యువజన నాయకుడు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గునుకుల కొండాపూర్ ప్రీమియర్ లీగ్- 4 ముగిసింది. గునుకుల కొండాపూర్‌లో నిర్వహించిన టోర్నమెంట్‌లో గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిగా కల్లేపల్లి జట్టుకు రూ. 20 వేలు. రెండో బహుమతిగా గునుకుల కొండాపూర్ జట్టుకు రూ. 10 వేలు, మూడో బహుమతిగా ఇంద్రనగర్ జట్టుకు రూ. 6 వేలు ప్రదానం చేశారు. మొత్తం 36 వేల రూపాయలు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్లపల్లి రవికుమార్ గౌడ్, బెజ్జంకి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపట్ల కనుకయ్య గౌడ్, గునుకుల కొండాపూర్ మాజీ సర్పంచ్ సుదగోని మల్లేశం గౌడ్, మండల నాయకులు బొడ్డు సునీల్, సాంబయ్యపల్లి మాజీ సర్పంచ్ చింతలపల్లి నరసింహ రెడ్డి, మైలారం మాజీ సర్పంచ్ దుడ్డు రేణుక, మల్లేశం, చొక్కారావుపల్లి మాజీ సర్పంచ్ కరుణాకర్ రెడ్డి, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు దొమ్మటి మల్లయ్య, గన్నేరువరం మండల యువజన ఉపాధ్యక్షుడు లింగంపల్లి హరీష్, దొంగల ప్రదీప్, కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, నాగపురి శంకర్ గౌడ్, హనుమాన్ల నరసయ్య, కొంకటి నరసయ్య, నేలపట్ల రాజయ్య, క్రీడాకారులు దొమ్మటి అజయ్, రాకేష్, మహేష్, శ్రీనివాస్, అరవింద్, సమీర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.




# హుజురాబాద్ కోర్టులో హాజరైన కాంగ్రెస్ నాయకులు

**శెనార్తి మీడియా, హుజూరాబాద్ :**



బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై చేపట్టిన ఉద్యమాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులపై గతంలో కేసులు నమోదయ్యాయి. పార్టీ సీనియర్ నాయకులు సోమవారం హుజురాబాద్ కోర్టులో హాజరయ్యారు. గతంలో హుజురాబాద్ నియోజకవర్గంలో అప్పటి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, ప్రస్తుత ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆధ్వర్యంలో ఎన్నో ధర్నాలు, రాస్తారోకోలు, దీక్షలు చేపట్టారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాల మేరకు చేసిన ఈ కార్యక్రమాలపై అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కేసులు నమోదు చేయడంతో కోర్టుకు హాజరవుతున్నట్లు నాయకులు తెలిపారు. కోర్టుకు హాజరైన వారిలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేశిని అయిలయ్య, కాంగ్రెస్ జమ్మికుంట పట్టణ మాజీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న, ఎండీ సలీం, హుజురాబాద్ పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ అఫ్సర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సోలు బాబు, హుజురాబాద్ పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వేముల పుష్పలత, జిల్లా మహిళా నాయకురాలు అలేటి సుశీల, ఇల్లందకుంట మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కోడెం రజిత, మహేశ్వరి పాల్గొన్నారు.

## రైతులకు ఆర్థిక భరోసా అందించడమే లక్ష్యం

- అదనపు కలెక్టర్ మోతిలాల్

**శెనార్తి మీడియా, మంచిర్యాల**

రైతులకు ఆర్థిక భరోసా అందించడమే లక్ష్యంగా వరిధాన్యం కొనుగోలు కొనసాగుతోందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 332 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించగా, 85 కేంద్రాల ద్వారా 17019 టన్నుల ధాన్యాన్ని 2038 మంది రైతుల నుంచి కొనుగోలు చేసి 97 లక్షల రూపాయలు చెల్లించామని తెలిపారు. రైతులు నా ణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, అక్కడి ప్యాడి క్లీనర్లు, తేమ పరికరాలు, హస్క్ రిమూవర్లను వినియోగించుకోవాలని సూచించారు.